# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 20 నవంబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


# దమ్ముంటే రా.. అసెంబ్లీలో చర్చ పెడదాం





ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ విజయోత్సవ సభలో సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్ నిన్ను తొక్కుకుంటూ.. ఒక్కొక్క మెట్టు ఎక్కుకుంటూ వచ్చి నీకు కుర్చీ లాక్కున్నా.. నువ్వు ఫామ్ హౌజ్ లో పడుకొని ఏం కుట్రలు చేస్తున్నావో నాకు తెలియదనుకుంటున్నావా అంటూ ఘాటుగా హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ అనే మొక్కను ఇక తెలంగాణ గడ్డపై మొలవనివ్వనని రేవంత్ రెడ్డి శపథం చేశారు. దమ్ముంటే రా.. అసెంబ్లీలో చర్చ పెడదాం డేట్ నువ్వు చెప్పినా సరే %-% నన్ను చెప్పమన్నా సరే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ సభ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన స్పష్టం చేశారు.తాజా కేసీఆర్ అనే మొక్కను ఇక తెలంగాణ గడ్డపై మొలవనివ్వను.. సీఎం రేవంత్ రెడ్డి శపథం..!

తెలంగాణలో తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విజయోత్సవ శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ విజయోత్సవ సభలో సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్ నిన్ను తొక్కుకుంటూ.. ఒక్కొక్క మెట్టు ఎక్కుకుంటూ వచ్చి నీకు కుర్చీ లాక్కున్నా.. నువ్వు ఫామ్ హౌజ్ లో పడుకొని ఏం కుట్రలు చేస్తున్నావో నాకు తెలియదనుకుంటున్నావా అంటూ ఘాటుగా హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ అనే మొక్కను ఇక తెలంగాణ గడ్డపై మొలవనివ్వనని రేవంత్ రెడ్డి శపథం చేశారు. దమ్ముంటే రా.. అసెంబ్లీలో చర్చ పెడదాం డేట్ నువ్వు చెప్పినా సరే %-% నన్ను చెప్పమన్నా సరే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ సభ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలో తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విజయోత్సవ శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ. సెంటిమెంట్‌గా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు.అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ మాజీ సీఎం కేసిఆర్‌పై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌ను తొక్కుకుంటూ ఒక్కో మెట్టు ఎక్కుకుంటూ వచ్చి సీఎం కుర్చీ లాక్కున్నా.. ఇక తెలంగాణ గడ్డపై కేసీఆర్ అనే మొక్కను మొలవనివ్వను అంటూ సీఎం రేవంత్ రెడ్డి శపథం చేశారు. ఫామ్ హౌజ్ లో పడుకుని ఎలాంటి కుట్రలు చేస్తున్నారో తెలుసని అన్నారు. తేదీ నువ్వు చెప్పినా సరే నన్ను చెప్పమన్నా సరే అసెంబ్లీకి రా చర్చ పెడదాం.. దమ్ముంటే అసెంబ్లీ కి రా అంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు రేవంత్ రెడ్డి.బిల్లా %-% రంగ అసెంబ్లీలో చర్చిద్దాం రండి.. అభివృద్ధిని అడ్డుకుని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే, జైలులో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తా అంటూ పరోక్షంగా బీఆర్ఎస్ ముఖ్యనేతలను



హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. అదే రేంజ్‌లో తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డిపై కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణకు అడ్డుపడ్డ మోదీకి ఊడిగం చేస్తున్న కిషన్ రెడ్డి, గుజరాత్‌కు గులాంగిరి చేస్తున్నాడని ఆరోపించారు. తట్టా బుట్టా సర్దుకుని గుజరాత్‌కి వెళ్లి గులాంగిరి చేసుకోవాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.



# అధికారం శాశ్వతం కాదు గుర్తుంచుకోండి

ప్రజా గొంతుక డెస్క్ అధికారం శాశ్వతం కాదు. గుర్తుంచుకోండిఅని మాజీ మంత్రి విడుదల రజిని కూటమి ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. పల్నాడు జిల్లా నరసరావు పేట జైల్లో ఉన్న వైఎస్సార్ సీపీ నేత సింగారెడ్డి కోటిరెడ్డిని పరామర్శించారు. అనంతరం విడదల రజిని మీడియాతో మాట్లాడారు.వైఎస్సార్సీపీ నేత సింగారెడ్డి కోటిరెడ్డి సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తే ఆయనపై అక్రమ కేసులు పెట్టారు. నరసరావుపేట జైలుకు పంపారు. కోటిరెడ్డికి 75 ఏళ్లు. సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్తే ఆ అధికారులను కోటిరెడ్డి కొట్టినట్లు, కులం పేరుతో దూషించినట్లు అక్రమ కేసులు బనాయించారు.

ఒక రాజకీయ నాయకుడు ఫోన్ చేస్తే కోటిరెడ్డిపై కేసులు పెట్టారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరు. అది ఖచ్చితంగా రాజకీయ నాయకులు, పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. వైఎస్సార్సీపీ నేతలు ఓ పథకం ప్రకారం జైలుకు పంపుతున్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడున్నాయి. రోజూ రాష్ట్రంలో ఎక్కడో చోట మహిళలపై దాడులు జరుగుతున్నాయి. మహిళలపై దారుణాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల ఆనవాళ్లు దొరకడం లేదు. పోలీసులు మహిళలపై జరుగుతున్న దాడులపై దృష్టి పెట్టకుండా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై దృష్టి పెట్టారు' అని విడదల రజిని మండిపడ్డారు.

# శ్రీశైలంలో కన్నులపండువగా స్వర్ణరథోత్సవం..

ప్రజా గొంతుక డెస్క్ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ రథోత్సవం కనులపండువలా నిర్వహించారు.జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ రథోత్సవం కనులపండువలా నిర్వహించారు. వేదపండితులు పంచామృతాభిషేకాలు, వివిధ రకాల ఫలోదకాలు, శుద్ధజలాలతో స్వామివారిని అభిషేకించి మహా బిల్వార్చన, పుష్పార్చన నిర్వహించారు. అదేవిధంగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ మహా సంకల్పం, శాంతిమంత్రాలు పఠించారు. అనంతరం స్వర్ణరథంపై భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలను వేంచేరపు చేసి.. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. అనంతరం స్వర్ణరథోత్సవం ఆలయ రాజగోపురం నుండి ఆలయం మాడవీధులలోని హరిహరరాయ గోపురం, బ్రహ్మానందరాయ గోపురం, శివాజీ గోపురం మీదుగా మాడవీధులలో భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు మేళతాళాలతో వైభవంగా స్వర్ణరథోత్సవం జరిగింది బంగారు స్వర్ణరథోత్సవం ఆలయ మాడవీధులలో ఊరేగించారు. ఈ వేడుకను తిలకించేందుకువందలాదిగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వర్ణ రథోత్సవాన్ని కన్నులారా తిలకించారు.



# విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలు జరపండి :



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను విజయవంతంగా మోసం చేసిందని.. విజయోత్సవాలను కాకుండా అపజయోత్సవాలు నిర్వహించాలంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని.. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలనువిజయవంతంగా మోసం చేసిందని.. విజయోత్సవాలనుకాకుండా అపజయోత్సవాలు నిర్వహించాలంటూ మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డివరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని..వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనాఅమలు చేయాలని డిమాండ్ చేశారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్లవెనక్కి తీసుకువెళ్లారని.. 'ఎవరనుకున్నరు ఇట్లవునని..ఎవరనుకున్నరు ఇట్లవునని' ప్రజాకవి కాళోజీ నినదించినట్లుకాంగ్రెస్ చేతిలో ప్రజలు దగాపడ్డారన్నారు. రైతులు దారుణంగామోసపోయారని ఆరపించారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిమరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్‌వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు.

## నత్త నడకన రోడ్డు విస్తరణ పనులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 19:



మెదక్ జిల్లా. శివంపేట మండలంలో ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి. ఉసిరిక పల్లి నుండి వెల్దుర్తి వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులు నత్త నడకన కొనసాగుతూ ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఏడాది క్రితం ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనులు కంకర వేసి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరితగతన బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

## ఇందిరాగాంధీ గారికి నివాళీలు అర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా /ప్రతినిధి:

భారత దేశ తొలి మహిళా ప్రధానని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి 107జయంతి వేడుకలను హనుమకొండ డీసీసీ భవన్ లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ గారు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు,ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, ఎమ్మెల్సి బస్వారాజు సారయ్య గారు,జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ గారు, మేయర్ గుండు సుధారాణి గారు, ఖఖణూ% చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ...అంటరానితనాన్ని నిర్మూలించడానికి విశేషంగా కృషి చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ గారు.పేదరికాన్ని నిర్మూలించడానికి విశేషంగా కృషి చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ గారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన నాయకురాలు ఇందిరా గాంధీ గారు .ఈ దేశం కోసం తన ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ గారు.





## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి నీలం మధు తేనీటి విందు

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 19



టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తేనీటి విందు ఇచ్చారుసంగారెడ్డిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ముగించుకొని హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో నీలం మధు అభ్యర్థన మేరకు టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సాయంత్రం చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారుఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం ప్రాంగణమంతా కలియతిరిగి పరిశీలించారు ప్రాంగణంలో ఉన్న నీలం మధు తల్లిదండ్రులైన స్వర్గీయ నీలం రాధ నిర్మల్ జ్ఞాపకార్థం నిర్మించిన వారి కాంస్య విగ్రహాలకు నివాళు లర్పించారు అక్కడే ఉన్న గోమాతకి గడ్డి తినిపించి నమస్కరించారు అనంతరం నీలం మధు కార్యాలయంలో తేనెటీని సేవించి హైదరాబాద్ కు పయనమయ్యారు

## సంగారెడ్డి సదర్ సమ్మేళనంలో

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 19



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన విద్యుత్ దీపాలంకరణలో సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఐబీ వద్ద యాదవుల సదర్ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా తెప్పించిన దున్న రాజుల విన్యాసాలు యాదవుల ఆటపాటలు పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయిజగ్గారెడ్డి దున్న రాజులపై ఎక్కి హుషారుగా యాదవ సోదరులతో కలిసి డాన్సులు చేశారుసదర్ ఉత్సవం సందర్భంగా యాదవుల కులదైవం అయిన శ్రీకృష్ణుని పాటను యాదవులతో కలిసి పాడారుసదర్ సమ్మేళనంలో టి జి ఎల్ ఎల్ సి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి తోపాజి అనంతకిషన్ జూలకంటి ఆంజనేయులు కూన సంతోష్ కిరణ్ గౌడ్ మహేష్ మరియు సదర్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రదీప్ యాదవ్ బాలు యాదవ్ శ్రీశైలం యాదవ్ సతీష్ యాదవ్ నాగు యాదవ్ తో పాటు పెద్ద సంఖ్యలో యాదవులు మహిళలు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా

గ్రేటర్ వరంగల్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు:




ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ కారణంగా ఆంక్షలు ఉన్నాయని, వాహనదారులు అవసరం ఉంటే తప్ప తమ వాహనాలను రోడ్డు పైకి తీసుకరావద్దని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ముఖ్యంగా బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ కాలేజీ పరిసరాల వద్ద కఠినమైన ఆంక్షలు ఉంటాయన్నారు. ఈ ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం సమావేశం ముగిసే వరకు కొనసాగుతుందన్నారు.

## సీఎం సలహాదారు వేము నరేందర్ రెడ్డి ఐటి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గార్లను మర్యాదపూర్వకంగా కలిసిన.

### వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు.వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి:



హనమ్మకొండలోని వేము నరేందర్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం నందు సీఎం ప్రధాన సలహాదారు వేము నరేందర్ రెడ్డి గారిని మరియు రాష్ట్ర ఐటీ %ఒ% పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గార్లను వర్ధన్నపేట శాసన సభ్యులు %ఖ=% నాగరాజు గారి ఆధ్వర్యములో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య గారు ఇటీవల వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ గా నియమితులైనందున గౌరవ వేము నరేందర్ రెడ్డి గారు మరియు గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గార్లు వెంకటయ్య ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో వర్ధన్నపేట మాజీ జెడ్పీటీసీ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, కాంటెస్ట్ జెడ్పీటీసీ పోలేపెల్లి బుచ్చి రెడ్డి,ఎస్టీ విభాగం రాష్ట్ర నాయకులు రాయాపురం సాంబయ్య,యువజన విభాగం మండల నాయకులు తుళ్ల రవి,మాజీ ఎంపీటీసీ సూరారాపు నిరంజన్ పాల్గొనడం జరిగింది.

## ముందస్తు అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వరంగల్ పర్యటన సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభత్వం ఎన్నికల హామీలో బాగంగా దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయస్తం క్రింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇస్తాము అని చెప్పి ప్రభత్వం ఏర్పడి సంవత్సరం అయినా అంబేద్కర్ అభయ హస్తం గురుంచి మాట్లాడకుండా ఉండడాన్ని నిరసిస్తు ముఖ్య మంత్రి పర్యటనలో నిరసన తెలుపుతాము అని తెలుసుకొని వెళ్లే క్రమంలో వరంగల్ మిల్స్ కాలనీ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తన సిబ్బంది తో వచ్చి ముందస్తు అరెస్ట్ చెయ్యడం జరిగింది. దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘి.ఏలెందర్ మరియు ఖిలా వరంగల్ మండల కార్యదర్శి రాచర్ల.రాజేందర్ లను అరెస్టు చేయడం జరిగింది

## విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కి వెళ్లడానికి ఉచిత రవాణా సౌకర్యాని ఏర్పాటు చేసిన

### సీజీర్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ స్ పార్టీ రాష్ట నాయకులు గోవర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 19



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ నిరుపేద విద్యార్థులకు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు సొంత నిధులతో ఉచిత ఆటో రవాణా సౌకర్యాన్ని సోమవారం స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజల తో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుల కొరకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు తన సొంత నిధులతో ఈ రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు భవిష్యత్తులోనూ రాజకీయాలకు అతీతంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి దేవేందర్ రెడ్డి మల్లేష్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ లు కంచర్ల శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి దోమడుగు శంకర్ హనుమంత్ రెడ్డి శ్రీనివాస్ గౌరీ శంకర్ గౌడ్ మొగులయ్య తుపాకుల రాజు సత్యనారాయణ, జై భాస్కర్ సూర్యనారాయణ యాదగిరి యాట దయానంద్ చాకలి ప్రకాష్ తలారి దయానంద్ నాగరాజు చంద్రారెడ్డి లక్ష్మణ్ రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు...

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 107 వ జయంతి కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలం లోని 18 గ్రామాల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేర్చుపల్లి నుండి కదిరేణిగూడెం వరకు

, కేర్చిపల్లి నుండి సుంకిశాల వరకు బీటి రోడ్డు నిర్మించాలి. సిపిఎం డిమాండ్
వలిగొండ నవంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలంలోని కేర్చిపల్లి గ్రామం నుండి కదిరేనిగూడెం వరకు మరియు కేర్చిపల్లి నుండి సుంకిశాల వరకు బీటీ రోడ్డును నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి లు డిమాండ్ చేశారు మంగళవారం రోజున కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం మూడవ జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ ఇంటింటి సిపిఎం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేర్చిపల్లి నుండి కదిరేణి గూడెం వరకు కేర్చిపల్లి నుండి సుంకిశాల వరకు బీటీ రోడ్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ రోడ్ల వెంట ప్రయాణం చేసే అనేకమంది ప్రజలు రైతులు వర్షం వచ్చినప్పుడు తీవ్రఇబ్బందులు పడుతున్నారని సిపిఎం ఆధ్వర్యంలో అనేకసార్లు బీటీ రోడ్ల నిర్మాణం కోసం ఆందోళనలు నిర్వహించిన ప్రభుత్వాలు పట్టించుకోలేదని వెంటనే ఇప్పటికైనా ఈ రెండు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారుఅదేవిధంగా గ్రామంలో ఇల్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇండ్లను మంజూరు చేయాలని అర్హత కలిగి పెన్షన్ రాని వృద్ధులందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని రైతు బీమా ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కలుకూరి ముత్యాలు, శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం, కందగట్ల సాయి రెడ్డి, కందడి శ్రీనివాసరెడ్డి,లోడే మల్లేశం, దయ్యాల సత్యరాములు, కల్కూరి రామచందర్, చిన్న సత్య రాములు, తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా

# కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా గంగా రజినీ ప్రియ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మంగళవారం గంగా రజినీ ప్రియ రెడ్డి కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్, కట్ట యాదగిరి ముదిరాజ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రావి మొక్క నాటిన వన ప్రేమికుడు నలగొండ సమ్మయ్య

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రావి మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పట్టణ కేంద్రంలోని ఇందిరా గాంధీ సెంటర్లో భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి మొక్క నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి ప్రాణవాయువు పశు పక్ష జాతులకు చెట్లే జీవనాధారం మనం చెట్లను పెంచడం వల్ల చెడుగాలని ఆకర్షించుకొని మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారుఈ కార్యక్రమంలో ఎస్ కె లాల్ టైలర్ కీర్తి వెంకటేశ్వర్లు, ముంజ జనార్ధన్, పసునూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం.

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్. డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు. ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది):





ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు,ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలు, 21 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కళాయాత్ర మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, ప్రజల జీవన విధానాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్యక్రమాన్ని ప్రజలలో తీసుకువెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు,ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా,ఒక కోటి 62 లక్షల మంది మహిళలు బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం పొందగా, 53 కోట్ల 24 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారుగృహ జ్యోతి కార్యక్రమం ద్వారా 200యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 01 లక్ష 25 వేల 737 మంది వినియోగదారులకు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా జిల్లాలో 31 కోట్ల 36 లక్షల సబ్సిడీ అందజేసింది.రైతు రుణమాఫీ, ఎంప్లాయిమెంట్ కార్డు, ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. 4359 మహిళా స్వయం సహాయక సంఘాలకు సుమారు 354 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని, స్త్రీ నిధి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయల రుణం, మైక్రో ఎంటర్ప్రైజెస్ లను 51 కోట్ల 20 లక్షలు రూపాయల వ్యయంతో పూర్తి చేయబడినవి.రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఐదు లక్షల రూపాయలు ఉన్న , దానిని 10 లక్షల రూపాయలకు పెంచిందన్నారు. జిల్లాలో 13,393 పేదల చికిత్సలు పొందగలిగారని వివరించారు. ఇందుకుగాను 32 కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు,మహిళలకు 500 రూపాయలు వంట గ్యాస్ సబ్సిడీ ద్వారా అందించడం జరిగిందని 01 లక్ష 22 వేల 672 మంది వినియోగదారులకు గాను ,02 లక్షల 53,000 గ్యాస్ సిలిండర్లు అందించి 07 కోట్ల 18 లక్షల సబ్సిడీ అందించడం జరిగిందన్నారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి పాలనయంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు,జిల్లాల సమగ్ర కుటుంబ సర్వే 1, లక్ష 50 వేల కుటుంబాలు సర్వే పూర్తయిందని వివరించారు,ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కే రామచంద్ర రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ డిఎం సంబంధిత తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు ఆర్థికంగాసామాజికంగాఎదగాలి.

వలిగొండ నవంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి.



ముదిరాజ్ లు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ దొంతరబోయిన కృపా సాగర్ అన్నారు. మంగళవారం వలిగొండ.మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బత్తెపు రంగనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ తో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సహజ వనరులైనటువంటి చెరువుల పైన ముదిరాజ్ లు ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన తెలిపారు. ముదిరాజ్ లు ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామ ముదిరాజ్ మహాసభ గ్రామ, యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా గుర్రాల రాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా బత్తెపు శ్రీను ముదిరాజ్ మరో 11 మంది సభ్యులతో, అదే విధంగా యువజన కమిటీ అధ్యక్షులుగా నిమ్మల సురేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చెవ్వ శివ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా చెవ్వ మధు ముదిరాజ్ మరో 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈనెల 21న నిర్వహించే తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండి రవికుమార్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తెపుపు శేఖర్ నిమ్మల శేఖర్, సూరబోయిన దయాకర్, కలువల లింగస్వామి, బొల్లెబోయిన శేఖర్, చెవ్వ నాగరాజు, ఇట్టబోయిన శంకరయ్య, మారబోయిన పరశురాములు, చెవ్వ పెద్ద వెంకటేశం, చెవ్వ లక్ష్మయ్య, బొల్లె బోయిన బిక్షం, చెవ్వ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారతరత్న భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 107 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి తొలి మహిళా ప్రధాని గా పనిచేసి ఉక్కు మహిళ గా పేరు తెచ్చుకొని ప్రపంచంలోనే అత్యుత్తమ పరిపాలన అందించిన గొప్ప రాజనీతిజ్ఞురాలుగా ఇందిరా గాంధీ పేరు తెచ్చుకున్నారని భారత దేశంలో రాజభరణాలను రద్దుచేసి, బ్యాంకులను పేద ప్రజల కోసం జాతీయం చేసినటువంటి గొప్ప వ్యక్తి అని గరీబీ హఠావో నినాదంతో దేశ ప్రజల పేదరికంను పారదోలిన సాధ్వికురాలు శ్రీమతి ఇందిరాగాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, లావుడియా తిరుమల నాయక్, చల్లా పాపిరెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, కొత్తకొండ గణేష్, మౌటం కృష్ణంరాజు, తాళ్ల పెల్లి భాస్కర్, పొట్ల పెల్లి వీరస్వామి, ఎండి అఫ్జల్, వనం ఏకాంతం, బానోత్ శ్రీకాంత్ నాయక్, గట్ల వరుణ్, రమేష్, కందిగ వెంకన్న , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 19:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,చిన్న గొట్టిముక్కుల గ్రామంలో మంగళవారం మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంతూరి రమేష్,జంగం వెంకటేష్,నరసింహ చారి, రామచంద్రారావు, కర్రే రాములు,స్వామి, రాజు నాయక్, మాన్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా దుప్పట్ల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

మంగళవారం రోజు భారత దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 107 వ జయంతి మరియు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ స్వప్న జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేశిని కోటి మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు.మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న జన్మదినం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి మసీదులో ముస్లిం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

## ఇందిరా గాంధీ ఆశయాలను సాదిద్దాం

క్యాంప్ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):



మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఇందిరా గాంధి జయంతిని, పురస్కరించుకోని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఆశయాలను సాదిద్దాం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ పవన్, కౌన్సిలర్ లు రాగి అశోక్, గోదల సాయిరాం, లక్ష్మినారాయణ, సమీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాయర రవి, దేవుల, మంగ రమేశ్ గౌడ్, ఎండి. సూఫి, అమీర్, సంజీవ్, ప్రభాకర్, అయితారం ప్రవీణ్, మందుగుల గంగాదర్, పురం వెంకటనారాయణ, నాగరాజు, ఉమర్, భూపతి యాదవ్, చంద్రబోస్, ప్రవీణ్, గూడూరి క్రిష్ణ, గూడూరి శంకర్, అశోక్, దశరథం, బట్టి సాయిమోహన్, విశాల్, సంజీవ్, ఘణపురం మండల నాయకలు శ్రీకాంత్ లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## 21 న చెకుముకి మండల స్థాయి టెస్ట్ ను విజయవంతం చేయండి.

ప్రజా గొంతుక /కేసముద్రం/ నవంబర్ 19





జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 న కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో ఉదయం జరిగే మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని మండల శాఖ అధ్యక్షులు శ్రీ చిర్రా యాకాంతం గౌడ్ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు నరేందర్ గారు, కోశాధికారి శ్రీ జి.మోహన కృష్ణ గారు కోరడం జరిగింది. ఈ నెల 7న పాఠశాల లో విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, 7 న నిర్వహించిన టెస్టు లో మెరిట్ సాధించిన విద్యార్థుల్లో 8,9 మరియు 10 వ తరగతుల నుండి ఒక్కొకరి చొప్పున ముగ్గురు టీమ్ గా తయారు చేసి మండల స్థాయి కి పంపించాల్సింది గా కోరడం జరిగింది.విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ను పెంపొందించడం లో జనవిజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ,కావున అన్ని పాఠశాలల యాజమాన్యాలు దీన్ని వినియోగించుకొని విజయవంతం చేయాలని కోరారు.

## సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం.

బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ మాజీ సర్పంచ్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 19:



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం జరుగుతుందని మెదక్ జిల్లా చేగుంట మండలం,చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతుల తో పంచాయతీ సెక్రెటరీ రాధిక వివరాలు అడగగా సమగ్ర సర్వేలో పాల్గొని వివరాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు మాట్లాడుతూ మంగళవారం ఉదయం చంధాయిపేట గ్రామంలో ఇంటింటి సమగ్ర సర్వే లో బాగంగా చేపట్టిన సర్వే ద్వార బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం అయ్యి బీసీలకు రిజర్వేషన్లు అమలు, చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించేందుకు సరళీకృతం అవుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా బీసీ లు న్యాయం చేయాలని పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయింది అని అన్నారు. నేడు సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మంచి జరగబోతుంది.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి




ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా అన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోని చేగుంట ఆదర్శ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ విభాగంలో బృహదీశ్వర్ (9వ, తరగతి) జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా మాట్లాడుతూ జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం పట్ల గర్వంగా ఉందని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులలో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని మా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి వెలికితీయడం వల్ల వారిని అభినందించారు.జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయ బృందం కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 19
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల్

డి ఎన్ టి పి ఎస్ పంచాంగల్ తండా పాఠశాలలో 13 సంవత్సరాలుగా పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ గారికి మరియు ఉపాధ్యాయుడు రవి గారికి బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన సందర్భంగా, పంచంగాల్ తండా గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేసినారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఉపసర్పంచ్ ప్రభు నాయక్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఉపాధ్యాయుడు కృష్ణయ్య, మాజీ వార్డ్ సభ్యులు లలిత, హేమ్లా నాయక్,మాన్య నాయక్ హాజ్యా నాయక్, గేమ్యా నాయక్, బావోజీ కిషన్ నాయక్, గోపాల్, హరి,సతీష్, రఘువీర్,శుభం, పవన్ గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సాంస్కృతిక సారథి వెన్నెలను సన్మానించిన మాల మహానాడు నేతలు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలను తన నివాసంలో సీనియర్ జర్నలిస్టు బొల్లమల్ల నర్సింగరావు మాలమహానాడు మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు గౌరీ శ్రీ లు కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెలను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు గౌరీ శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాకారులను గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా యుద్ధనౌక, దివంగత గద్దర్ తెలంగాణకు చేసిన సేవ త్యాగాలకు గుర్తించి ఈ పదవి ఇవ్వడం గద్దర్ అన్న అభిమానులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

## తన అన్న జ్ఞాపకార్థం మైక్ సెట్ ను అందించిన చెల్లి...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం ఓదెల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మైక్ సెట్ ను తన అన్న పల్లె కుమార్ గౌడ్ (పీకే) ఓదెల మండల మాజీ వైస్ ఎంపీపీ జ్ఞాపకార్థం వారి చెల్లి పల్లె ధనలక్ష్మి అందించారు. ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఉపాధ్యక్షులు ముంజల మహేందర్ గౌడ్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ ఐలి స్వామి గౌడ్ డైరెక్టర్స్ చింతల పరశురామ్ గౌడ్ గట్టు అనిల్ గౌడ్ నాగపురి పైడిరాజ్ పోతుగంటి మహేష్ గౌడ్ మరియు సభ్యులు నాగపురి పెద్ద రవికుమార్ గౌడ్ ఐలి సత్యనారాయణ గౌడ్ కోటగిరి స్వామి గౌడ్ భూసారపు మొండి గౌడ్ భూసారపు అనిల్ గౌడ్ పల్లె రమేష్ గౌడ్ నాగపురి సంతోష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి

:రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలల్లో భాగంగా వరంగల్ నగరంలో నూతంగా ఏర్పాటు చేసిన నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో వర్చువల్ విధానంతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రి పుష్పాగుచ్చాలను అందజేశారు.

## బిర్రు యాకయ్య కుమారుడి వివాహ మహోత్సవంలో



హాజరై వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ నాయక్
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

బిర్రు యాకయ్య కుమారుడి వివాహ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ విశేష సందర్భానికి నర్సంపేట నియోజకవర్గానికి చెందిన శ్రీనివాస్ నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.వేడుకలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఐతా సారయ్య, వెంకటాద్రి, యాదగిరి, డాక్టర్ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు ఈదునూరి వెంకన్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు.సందర్భంగా వివాహానికి విచ్చేసిన ప్రతినిధులు మరియు నాయకులు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి భవిష్యత్తు సాఫల్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అందరినీ ఆహ్వానించి, కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడొద్దు -

ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ ఏఐఎస్ఎఫ్ ఇన్‌చార్జ్ ఆకాష్ నాయక్
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



షాద్‌నగర్ ఏఐఎస్ఎఫ్ ఇన్‌చార్జ్ ఆకాష్ నాయక్ మీడియాతో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు."విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ కళాశాలలు సిబ్బందికి జీతాలు, భవన కిరాయిలు కూడా చెల్లించలేక మూతపడే స్థితిలో ఉన్నాయి. గతంలో డిగ్రీ కళాశాలలు బంద్ చేసినప్పుడు, ప్రభుత్వం వారంలో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పింది. అయితే, ఇప్పటికీ ఆ నెరవేర్చని మాట వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతోంది" అని ఆకాష్ నాయక్ పేర్కొన్నారు.లమొండి నిర్లక్ష్యంవిద్యాశాఖ సీఎంను ఎదురుచూస్తున్నా, ఇప్పటి వరకు ప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేయడం లేదు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఈ సమస్యల్ని అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటికీ ఆ హామీ నెరవేర్చలేదని ఆకాష్ నాయక్ విమర్శించారు.తక్షణ చర్యల డిమాండ్"డిగ్రీ కళాశాలలు మళ్లీ బంద్ నిర్వహిస్తామన్న యాజమాన్య ప్రకటనతో విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇప్పటికే కొన్ని యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షల తేదీలు చేరువలో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థుల విద్యాసంవత్సరం నష్టపోతుంది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని" ఆకాష్ నాయక్ హెచ్చరించారు.డిమాండ్లు:ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారం కరారు చేయాలి.మూసుకుని వచ్చేవిధంగా:"విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్లనే ఈ పరిస్థితి. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం" అని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు.

## లగచర్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన నాయకుల విడుదలకు డిమాండ్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్
ప్రజా గొంతుక రంగారెడ్డి జిల్లా బ్యూరో ( రాజమోని రవీందర్ గౌడ్)



షాద్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలో భూ సేకరణలో అనుసరిస్తున్న తీరును తీవ్రంగా విమర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీను నాయక్ లగచర్ల సంఘటనను ప్రభుత్వ వైఫల్యంగా అభివర్ణించారు.పోలీసుల చర్యల ఖండనలగచర్ల సంఘటనలో బాధిత రైతులను పరామర్శించేందుకు వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మూడవత్ ధర్మనాయక్, ఆర్. శ్రీరామ్ నాయక్ తదితరులను టంకిమెట్ల వద్ద పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.2013 చట్టానికి విరుద్ధంగా భూ సేకరణ2013లో పార్లమెంట్ ఆమోదించిన భూ సేకరణ చట్టాన్ని పాటించకుండా, బలవంతంగా భూములను తీసుకోవడం వల్ల రైతులు తమ జీవనోపాధిని కోల్పోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభలు పేరుకే నిర్వహించి ప్రజల అభిప్రాయాలను పక్కనబెడుతున్న ప్రభుత్వం, లగచర్ల సంఘటనల ద్వారా రైతులను తప్పుడు కేసుల్లో ఇరికించి ఉద్యమాలను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ప్రభుత్వానికి డిమాండ్లు2013 భూ సేకరణ చట్టం ప్రకారం వ్యవసాయ కార్మికులకు, ప్రజలకు రక్షణ కల్పించాలి.బాధిత రైతులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర భూ సేకరణ విధానం రూపొందించాలి.లగచర్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి.రైతుల పోరాటానికి మద్దతురైతులు శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని, కానీ అధికారులపై భౌతిక దాడులు చేయడం సమర్థనీయం కాదని ఆయన సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల కోసం వ్యవస్థగత మార్పులు చేయాలని శ్రీను నాయక్ డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసేవరకు పోరాటాలు నిర్వహిస్తాం

మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపు
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఎల్బీనగర్ జోన్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు: జే.యాదమ్మ , ప్రధాన కార్యదర్శి: ఎం.మదిలేటి ఆధ్వర్యంలో ఈరోజు హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్మికులని పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనాలు రూ. 26/- వేలు అమలు చేయాలన్నారు. కార్మికులు విధులు నిర్వహిస్తున్న వారంలో ఒక రోజు అత్యవసరంగా డుమ్మా కొడితే వీక్లీ హాఫ్ కూడా జీతం కట్ చేసి రెండు రోజుల వేతనాలు కట్ చేస్తున్నారని అన్నారు. 60 సంవత్సరాలు దాటిన కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. కార్మికులకు సంవత్సరానికి ఒక కిట్ ఇస్తున్నారు ఇచ్చే కిట్టు లను 6 నెలలకు ఒకసారి ఇవ్వాలని కోరడం జరిగింది. విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగితే వేతనాలు కట్టివ్వాలని అన్నారు. కార్మికులందరికీ ఉదయం పూట చలి ఎక్కువగా ఉన్నందున హాజరు ఉదయం 6:30 గంటల వరకు హాజరు తీసుకోవాలని అన్నారు. శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు సెల్ ఫోన్ ఇవ్వాలని నెట్టు బ్యాలెన్స్ డబ్బులు ఇవ్వాలని పెట్రోల్ అలవెన్స్ లు కూడా పెంచాలని అన్నారు.యూనియన్ నాయకులి ఇచ్చినటువంటి వినతిపత్రం పై కమిషనర్ తిప్పర్తి యాదయ్య స్పందించడం జరిగింది నేను ప్రభుత్వానికి మీరు ఇచ్చినటువంటి వినతి పత్రం నేను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతాను అన్నారు. సమస్యలు అన్ని మీరు అడుగుతున్నవి అని న్యాయమైనవే అని అన్నారు. మీ సమస్యలను పరిష్కారమయ్యే వరకు మీకు సహకారం చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యవర్గ సభ్యులు: రమావత్ సక్రు నాయక్, సరూర్ నగర్ మండల ఏఐటీయూసీ అధ్యక్షులు' బోయపల్లి రాములు గౌడ్ , కరుణాచారి, రవి , కృష్ణవేణి , కనకమ్మ , సిహెచ్ పద్మ , సావిత్రి , లక్ష్మి , శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరా గాంధీ

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో మంగళవారం రోజున ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు..ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న , ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్ర పటానికి ఘన నివాళి అర్పిస్తూ ... దేశాన్ని నడిపించిన చరిష్మా గల రాజకీయ నాయకులలో ఇందిరా గాంధీ అగ్రగణ్యులు . ఉక్కు మహిళా భారత తొలి మహిళా . 1959 లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా మొదలైన వారి ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘ సంస్కర్త ఇందిరా గాంధీ .ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకొని దేశ ప్రజల కోసం స్వపరి పాలన అందించిన గొప్ప నేత ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహానీయురా లు .1984 అక్టోబర్ 31 న ఇందిరా గాంధీ తుది శ్వాస విడిచారు .భారతీయుల మహిళకి రాజకీయ రంగంలో వారి శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ ,నాటికి , నేటికి దశ ,దిశ చూయించిన గొప్ప మహిళా నాయకురాలు ఇందిరా గాంధీ నేడు లేని లోటు తీర్చలేనిది అన్నారు ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా పిలువబడే ప్రజా నాయకురా లు ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల , నాయకుల ప్రజల హృదయాల్లో ఎప్పటికి చిరస్మరణీయులు ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కార్యదర్శి మ్యాకల నర్సయ్య 32వ వార్డ్ కౌన్సిలర్ జిందమ్ లక్ష్మీనారాయణ కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి ఏ ఆర్ అక్బర్ నేమూరి భూమయ్య చిట్యాల లక్ష్మీనారాయణ చింత రూపాలత అశోక్ ముక్కెర లింబాద్రి రియాజ్ పెరుమాండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఝాన్సీలక్ష్మీబాయ్‌జి జీవితం ఎంతోమంది స్త్రీలకు స్ఫూర్తి.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్






అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో (స్త్రీ శక్తి దివస్) 195వ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,నా ఒంటిలో రక్తపు చుక్క నా చేతిలో ఖడ్గం ఉన్నంతవరకు,ఏ విదేశీయుడు నా భారతదేశాన్ని ఆక్రమించుకోలేడని పలికిన వీరవనిత ఝాన్సీలక్ష్మీబాయ్ అని అన్నారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ పాల్గొని ఝాన్సీ రాణి లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు ఝాన్సీ రాణి లక్ష్మీబాయి 1928 నవంబర్ 19న జన్మించిన తాను అతి చిన్న వయసులోనే తన రాజ్య ప్రజలందరికీ బ్రిటిష్ మూకల నుంచి కాపాడుకునే దిశగా అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రాణాలకు సైతం తెగించిన వీర వనిత లక్ష్మీబాయి అని జన్మదిన వేడుకలను మనం జరుపుకోవడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు వీరవనితలు అలుపెరుగని పోరాట ఫలితమే నేడు స్వాతంత్ర భారత్ ప్రపంచంలో అగ్రగామి దేశంగా ఎదుగుతుంది అని వారు కొని యాడారు. ఝాన్సీ రాణి జీవితాన్ని ఎంతోమంది స్త్రీలు స్ఫూర్తిగా తీసుకొని ఆనాడు స్వాతంత్ర సమరంలో పాలుపంచుకున్నరని తెలియజేశారు. వారి యొక్క ఆశలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న మహిళలంతా ఆదర్శంగా తీసుకుని కేవలం అర్ధరాత్రి మహిళా తిరిగితేనే నిజమైన స్వతంత్రం కాదని, నిజమైన స్వాతంత్రం ఝాన్సీరాణి లక్ష్మీబాయి లాంటి వారు బ్రిటిష్ పాలకులపై పోరాడినప్పుడే స్వాతంత్రం సాధించుకున్నామని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఇంకెన్నో విజయాలు సాధించేల కార్యచరణ రూపొందించుకోనీ,ఈ యొక్క విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం జరుగుతున్నటువంటి మహిళలపై అత్యాచారాలను మహిళల ధైర్యంగా ఎదుర్కొని దేశ భవిష్యత్తును రూపుదిద్దించడంలో మహిళల పాత్ర ఎక్కువగా ఉంటుందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కళాశాల చైర్మన్ రవి సర్, ఎస్ ఎఫ్ డీ జిల్లా కన్వీనర్ రిషి, నాయకులు వినయ్, సిద్ధార్థ,అభిషేక్,అనిల్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తాం. సంపత్ కుమార్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ /పెద్దపల్లి

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుతో పాటు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం పెద్దపెల్లి పట్టణంలో యూనియన్ జిల్లా శాఖ మెంబర్ షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎనలేని కృషి చేస్తున్నదని అన్నారు. సంఘం సభ్యుల ప్రయోజనాలు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం గానీ జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు, ఇంటి మంజూరు కోసం గతంలో అనేకసార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అంతేకాకుండా పలుసార్లు ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా కూడా ఇప్పటివరకు జర్నలిస్టుల ఇంటి స్థలాలు, ఇండ్ల సమస్య పరిష్కారం కాలేదన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో ఇదివరకే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా జిల్లాలో యూనియన్ సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తి చేసి, వచ్చే నెలలో జిల్లా మూడవ మహాసభలను నిర్వహిస్తామని బుర్ర సంపత్ కుమార్ అన్నారు. అనంతరం సంఘ సభ్యులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, జిల్లా కార్యదర్శి బాలసాని రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేష్, పులిపాక రామకృష్ణ, పెద్దపల్లి పట్టణ, రూరల్ శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు,ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకింది చంద్రమౌళి, సంఘ సభ్యులు, జర్నలిస్టులు కేతిరెడ్డి పవన్ రెడ్డి, అడిచర్ల రమేష్, బాలసాని వెంకటేశం, పంది కుమార్ యాదవ్, కొలిపాక కృష్ణ, పూరెల్ల శ్రావణ్, మోదుంపల్లి సాగర్, తిరుమల సురేష్, ఈదునూరి జైపాల్, సిహెచ్ రవికుమార్, వీర వేణి కిరణ్, రావుల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను పట్టించుకోరా?

సంగిశెట్టి క్రిస్టఫర్. భువనగిరి నవంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి



స్వరాష్ట్రం కోసం తెగించి కొట్లాడి తెచ్చిన తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు ఉద్యమకారులను గుర్తించి పట్టించుకున్న నాథుడే లేరని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది ఉద్యమకారులు త్యాగాలు చేసి బలిదానాలు చేసి స్వరాష్ట్ర కోసం పనిచేసి అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరికొంతమంది రోడ్డుమీది అడ్డా కూలీలుగా మారారని ఆయన అన్నారు కనీసం చరిత్రలో చెప్పుకోవడానికి కనీసం గుర్తింపు కార్డులైన ఇస్తే తృప్తిగా ఉంటుందని ఆయన అన్నారు రాష్ట్ర సాధన కోసం ఆనాటి సమైక్య పాలకులు పెట్టిన కుట్రకేసులలో అనేకమంది జైలు జీవితాలను గడిపి నష్టపోయి ఆర్థికంగా కోలుకోలేని స్థితిలో ఉద్యమకారులు ఉన్నారని మరికొంతమంది ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆఖరిసారిగా చూసి సంతోషించి చనిపోవాలని ఎదురు చూస్తున్నారని వారిని ప్రభుత్వం ఇప్పటికైనా న్యాయమైన కోరికలను అమలు చేయాలని ఆయన అన్నారు.

## భాస భూమయ్య భౌతిక కాయానికి ఘన నివాళులర్పించిన కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాస భూమయ్య అనారోగ్యంతో మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం రోజున గ్రామంలో భూమయ్య మృతి దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు బాస భూమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఈ సందర్భంగా కృష్ణారావు అన్నారు కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బోయినపల్లి సత్యనారాయణ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం రవీందర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ఎండి నబి పిట్టల రమేష్ ఎం డి నసీర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు

## ఘనంగాచాతుర్యశివ శ్రీ పుట్టినరోజు వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా: నవంబర్ 19

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ వాస్తవ్యులు అయినటువంటి నారాయణస్వామి బిందుషా- యొక్క కుమార్తె చాతుర్య శివశ్రీ 12 వ పుట్టినరోజు 18:11:2024 రోజున కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో షేక్ సన, షేక్ ఆర్మాన్ బాబా, తేజు, అమ్ములు, కీర్తన, అభిజ్ఞ, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ టాయిలెట్ల దినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల






కోరుట్ల పట్టణం లో నవంబర్ 19న ప్రపంచ టాయిలెట్ల దినోత్సవం సందర్భంగా కోరుట్ల మున్సిపాలిటీ లో ఉన్న పబ్లిక్ టాయిలెట్ల దగ్గర ప్రపంచ టాయిలెట్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా పబ్లిక్ టాయిలెట్ ల వద్ద ఉండే కేరటేకర్ లను కమిషనర్ సన్మానించారు. మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు ప్రపంచ టాయిలెట్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున ఆటో డ్రైవర్లు 30 మంది సభ్యులు బస్టాండ్ దగ్గర గల టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.ఈ క్యాంపియన్ లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, ఆటో యూనియన్ సంఘ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్
ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




కోరుట్ల పట్టణ 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు స్థానిక వార్డు ప్రజలకు కళ్యాణ లక్ష్మీ ద్వారా చెక్కుల మంజూరు చేయించడం జరిగిందని వారికి స్థానిక వార్డు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మ్యాకల నర్సయ్య ఓలెపు రాజేష్ మహేందర్ కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తుల్జా భవాని గానుగ నూనె యూనిట్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం శ్రీకృష్ణ నగర్ లో మహిళ సంఘం సభ్యురాలు దీప ఏర్పాటు చేసిన తుల్జా భవాని గానుగ నూనె యూనిట్ ను ఏపిఎం హరి, సిసి వెంకటేష్ లు ప్రారంభించినారు. పిఎమ్ఎఫ్ఎమ్ఈ పథకం కింద ఏపీజీవీబీ బ్యాంక్ చౌటుప్పల్ బ్రాంచి మహిళా సంఘం సభ్యురాలు దీప స్వయం ఉపాధి కొరకు లోన్ మంజూరు చేశారు. అట్టి లోన్ తో చెక్క గానుగ నూనె మిషన్, పిండి పట్టే మిషన్ లతో యూనిట్ ఏర్పాటు చేశారు. యూనిట్ లో పల్లి నూనె, నువ్వుల నూనె, కొబ్బరి నూనె వినియోగదారుల ముందే పట్టి ఇవ్వబడుతుందని యూనిట్ యజమాని దీప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ చౌటుప్పల్ బ్రాంచి మేనేజర్ జలంధర్ రెడ్డి, వివోఏ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి
వలిగొండ నవంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి



ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అదన కలెక్టర్ వీరారెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని సంగెం. గ్రామంలో ఐకెపి పిఎస్సిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యలక్ష్మి పారుబైల్డ్ రైస్ మిల్లును పరిశీలించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోవడానికి వీల్లేదు అన్నారు ఈ కార్యక్రమంలో వలిగొండ తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు

## నేడే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకుడు షేక్ఆలీ జన్మదిన వేడుకలు.



ముఖ్యఅతిథిగా హాజరుకానున్న కొల్లాపూర్ కాంటిస్టేడ్ ఎమ్మెల్యే బర్రెల అక్క అలియాస్ (శిరీష). శివంపేట.ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 19:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంనికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మైనార్టీ సోదరుడు షేక్ అలీ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన శివంపేట లోని గాంధీ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలకు భారీ ఎత్తున ఏర్పాట్లను చేస్తున్న షేక్ అలీ అభిమానులు.జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న కొల్లాపూర్ కాంటిస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీష, అలాగే మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై షేక్ అలీ జన్మదిన వేడుకలను విజయవంతం చేయగలరని కోరుచున్న షేక్ ఆలీ అభిమానులు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష .

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సుల్తానాబాద్ పట్టణంలో ఆరెపల్లి జితేందర్ అనారోగ్యంతో మరణించ గా వారి పార్థివదేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్నాయకులు తోట వెంకటేష్ పటేల్ , మాచర్ల బబ్లు , ఆముదాల అరుణ , బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లగచర్ల రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల గోడు వినటానికి కూడా ఇష్టపడని బిఆర్ఎస్ నాయకులు, మంత్రులు ఇప్పుడు లగచర్ల రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని సీతమ్మ సాగర్ భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు కొమరం దామోదరరావు అన్నారు. లగచర్ల ప్రాంతంలోని 60, 80 లక్షల విలువ చేసే భూములకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ పరిహారం ఇవ్వడం అన్యాయం అంటున్న బిఆర్ఎస్ పార్టీ... ఈ ప్రాంతంలో సీతమ్మ సాగర్ భూనిర్వాసితుల భూములకు కేవలం ఎనిమిది లక్షల పరిహారమే ఇవ్వటం అన్యాయం కాదా అని ఆయన బిఆర్ఎస్ నాయకులను ఈ సందర్భంగా ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు, గ్రామ సభల నిర్వహణ సమయంలో కలెక్టర్ కు ఎన్నోసార్లు నిర్వాసితుల సమస్యలను మొరపెట్టుకున్న పట్టించుకోలేదని కనీసం ప్రతిపక్ష పాత్ర వహిస్తూ ఇప్పటికైనా ప్రజా సమస్యలపై స్పందించి సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వలన భూములు కోల్పోయిన చర్ల దుమ్ముగూడెం అశ్వాపురం మణుగూరు మండలాలకు చెందిన భూనిర్వాసితులకు ఎకరానికి 30 లక్షల పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులను కోరారు.

# ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు.

నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి..
ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం ర్యాగింగ్ కి పాల్పడితే చర్యలు తప్పవని నల్గొండ డిఎస్పి కొలను శివరాంరెడ్డి అన్నారు. వారం రోజుల క్రితం నల్గొండ మెడికల్ కాలేజ్ హాస్టల్ లో సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ చేస్తూ భౌతిక దాడికి పాల్పడ్డారని తెలిపారు ఈ మేరకు కాలేజీ వైస్ ప్రిన్సిపల్ రామచంద్రు ఫిర్యాదు మేరకు నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో బిఎన్ఎస్ సెక్షన్ తోపాటు ర్యాగింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. సదరు దాడికి పాల్పడిన వారిని విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మెడికల్ కాలేజీలో యాంటీ రాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు చదువుకునే కాలేజీలలో హాస్టల్లో ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు, డయల్ 100 కి కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని ,జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ర్యాగింగ్ భూతాన్ని సమిష్టిగా ప్రతి ఒక్కరూ విద్యార్థిని విద్యార్థులు లెక్చరర్స్ మరియు పోలీసులతో కలిసి పార దోలాలని ఆకాంక్షించారు.



## దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన నాయకురాలు ఇందిరమ్మ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారత తొలి మహిళా ప్రధానిగా అమూల్యమైన సేవలందించిన స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్ లో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, ఉబ్బు వెంకటయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, పోలోజు అనిల్ కుమార్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ, మరియు షాదిఖాన చైర్మన్ కరీం, ఊదరి నరసింహ, బొంగు జంగయ్య, ఆవుల ఏసు,చిలువేరు శ్రీశైలం,ఎండి ఏజాస్,పాలకూర యాదయ్య,ఎర్రగోని లింగస్వామి,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్లో జరిగే సిపియం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

/సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




సిపిఎం చౌటుప్పల్ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నుండి ప్రధాన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని బస్వాపురం రిజర్వాయర్, పిలాయి పెల్లి కాలువ, ధర్మారెడ్డి పల్లి కాల్వ , విస్తరణ, మూసి ప్రక్షాళన, పరిశ్రమల కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం జిల్లా మహాసభలలో ఉద్యమ కార్యచరణ రూపం ఉందని అన్నారు చౌటుప్పల్ లో జరిగే డిసెంబర్ 15, 16, 17 తేదీలలో సిపిఎం జిల్లా మహాసభలకు ప్రత్యేకత సంచరించుకుందని అన్నారు ప్రజా పోరాటాలను ఉధృతం చేసేందుకు జిల్లా మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు సిపిఎం జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతారని అన్నారు డిసెంబర్ 15న వేలాది మంది ప్రజలతో జన జాతర బహిరంగ సభ కార్యక్రమం ఉందని పిలుపునిచ్చారుఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బురగు కృష్ణారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు రాగిరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, సబిత, పార్టీ మండల కమిటీ సభ్యులు ఆదిమూలనందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, బోధసు వెంకటేశం, శ్రీను దేవేందర్ రెడ్డి, నందగిరి వసంత, చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపురంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో సోమవారం రోజున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వములను స్వీకరించి గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి తో పనిచేసే వారే నిజమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని రాబోవు స్థానిక సంస్థలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యత్వాలు, పార్టీలో చేర్పించాలని కోరినారు. మల్కాపురం గ్రామ ప్రజల సమస్య అయిన ఘాట్ కంచే భూములను గతంలో పేద ప్రజలకు పంచిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జరిగినది అని చెప్పినారు . సభాధ్యక్షుత బుర్ర ముత్యాలు వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు మారగోని అశోక్ గౌడ్, చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల టిడిపి కార్యదర్శి దేప నాగేష్ ఆనంగల్ల నరసింహ ఎండి జాంగిర్ బుర్ర అయోధ్య సిలువేరు బుచ్చయ్య గోపనబోయిన నాగేష్ యాదవ్ కంచర్ల భద్రయ్య మాజీ అధ్యక్షులు చామట్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్ట్ అండర్ డ్రైనేజీ వరంగల్ ప్రజల దశాబ్దాల కల: మంత్రి కొండా సురేఖ

ప్రజా గొంతుక /న్యూస్ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:






వరంగల్ ప్రజల దశాబ్దాల ఎయిర్ పోర్టు కల, అండర్ డ్రైనేజీ నిర్మాణ కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వరంగల్ ప్రజలు రుణపడి వుంటారని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. ముప్పై ఏళ్ళ తన రాజకీ జీవితంలో వరంగల్ నగర ప్రగతి విషయంలో ఇవి మైలురాళ్ళని మంత్రి తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవ సభలో మంత్రి కొండా సురేఖ గారు ప్రసంగించారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి తర్వాత తాను అభిమానించే నాయకుడు రేవంత్ రెడ్డిగారేనని మంత్రి అన్నారు. వరంగల్ ప్రగతి కోసం తాను నాటి సీఎం వైఎస్ఆర్ గారి ముందు పెట్టిన ప్రతిపాదనలన్నింటిని ఆమోదించి అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో సహకరించేవారని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లా పై వరాల వర్షం కురిపించారని మంత్రి సురేఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వరంగల్ నగరాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డిగారు మాస్టర్ ప్లాన్ ప్రకారం కట్టుదిట్టంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, అండర్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయడంతో వరంగల్ ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయని మంత్రి అన్నారు. తాను గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో వున్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వందల వాగ్ధానాలు చేసినా ఒక్కటి నెరవేర్చలేదని గుర్తుచేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డిగారు ఇచ్చిన మాటకు కట్టుబడి వరంగల్ నగర ప్రగతికి వేల కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి సురేఖ సభాముఖంగా సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవ సభకు సెక్రటేరియట్ లోని ప్రతి విభాగాన్ని పరుగులు పెట్టించి నిధుల మంజూరు అయ్యేలా చేయడంలో సీఎం గారి తపన గొప్పదని మంత్రి అన్నారు. ఉమ్మడి వరంగల్ ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వరుస రివ్యూ మీటింగులతో వరంగల్ నగర ప్రగతి పట్ల ఎంతో నిబద్ధతతో కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి అన్నారు. వారికి స్థానిక మంత్రిగా తనవంతు సహాయ, సహకారాలందిస్తున్నాని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వికాసానికై వరంగల్ గడ్డ పై పలు కార్యక్రమాలు ప్రారంభించినందుకుగాను వరంగల్ జిల్లా మహిళా ప్రజాప్రతినిధుల తరపున సీఎం రేవంత్ రెడ్డిగారికి మంత్రి సురేఖ హృదయపూర్వక ధన్యావాదాలు తెలిపారు. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రిగా భట్టి విక్రమార్క గారు వరంగల్ నగర ప్రగతికి రూ. 4,500 కోట్లు మంజూరు చేసినందుకుగాను సభాముఖంగా వారికి మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు.అతి త్వరలో ఏర్పాటు కానున్న ఎయిర్ పోర్టుతో వరంగల్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎయిర్ పోర్టుతో వరంగల్ నగరానికి ఎన్నో పరిశ్రమలు, ఉద్యోగాలు వచ్చి యువతకు స్థానికంగానే ఎన్నో అవకాశాలు లభిస్తాయని మంత్రి సురేఖ అన్నారు. ఈ పనులన్నింటిని ముందుకు తీసుకుపోయే దిశగా వరంగల్ ప్రజాప్రతినిధులం అహరహం శ్రమిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఇదే ఆదరణ, ఆప్యాయత, ప్రేమను సదా వరంగల్ ప్రజల పై ప్రదర్శించాలని ముఖ్యమంత్రికి, మంత్రి సురేఖ విన్నవించారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆశయాల సాధనకై అహరహం శ్రమిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ సభను సక్సెస్ చేసిన కాంగ్రెస్ శ్రేణులకు, అధికార గణానికి మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు.

## వరంగల్ కాశిబుగ్గలోని 19వ డివిజన్లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన:మంత్రి కొండా సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ / వరంగల్ జిల్లా/ ప్రతినిధి:నేడు ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు వరంగల్ జిల్లా కాశిబుగ్గలోని 19వ డివిజన్ లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.



ఈ దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణలతోనే నేడు దేశం అగ్రపథాన కొనసాగుతున్నదని మంత్రి సురేఖ అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాల మేరకు మహిళలను స్వయం సాధికారత కలిగిన శక్తులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ జయంతి రోజునే 22 జిల్లాల్లో నూతనంగా నిర్మించబోయే ఇందిర మహిళా శక్తి భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి గారు నేడు వరంగల్ గడ్డ పై భూమిపూజ కార్యక్రమాలు చేపడతారని మంత్రి సురేఖ ప్రకటించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా వారికి సౌర విద్యుత్ ప్లాంట్లను కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## మావోయిస్టు బెటాలియన్ దళ సభ్యుడు లొంగుబాటు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:




నిషేధిత మావోయిస్టుపార్టీ బెటాలియన్ కు చెందిన దళ సభ్యుడు మడివి. అయిత అలియాస్ మంగు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయుత కార్యక్రమంలో భాగంగా అనేకమంది మావోయిస్టులు దండకారణ్యాన్ని వీడి స్వేచ్ఛ జీవితం గడపడం చూసిన మంగు. తను కూడా స్వేచ్ఛ జీవితం గడపడానికి నిర్ణయించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగింది. చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని జోరుగడ్డ గ్రామానికి చెందిన మంగు.. 2020 జూన్ నెలలో చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన హెడ్మా నాయకత్వంలోని ఫస్ట్ బెటాలియన్ నియామకాల్లో సభ్యుడిగా చేరి ఇప్పటివరకు అదే దళంలో పనిచేస్తూ అనేక విధ్వంసక సంఘటనలకు పాల్పడ్డాడు. ఇటీవల బీజాపూర్ జిల్లాలో అనేక సీఆర్పీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేస్తుండడంతో మావోయిస్టు పార్టీని వీడి పోలీసులు ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఇతనిపై లక్ష రూపాయలు రివార్డు కలదు. ఇప్పటికైనా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు, సభ్యులు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసి స్వేచ్ఛగా జీవించాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కులకై పోరాడాలని, లొంగిపోయిన మావోయిస్టులకి ప్రభుత్వం నుంచి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి వారికి పునరావాసం కల్పిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నవంబర్ 26న దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి




కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 26న దేశవ్యాప్త నిరసన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సంయుక్త సమావేశం పెద్దపల్లి శాంతినగర్ లోని సిఐటియు ఆఫీసులో ఎరవెల్లి ముత్యంరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు ప్రతిఘటనగా నవంబర్ 26న దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ మరియు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయని, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 26న అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తున్నదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాలు చేస్తుందని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు చేయడం లేదని, గత బడ్జెట్లో పన్నుల విధానంలో తెచ్చిన మార్పుల మూలంగా నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందకుండా పోయిందని, నిరుద్యోగం తీవ్రతరం అవుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటు చేయడం మూలంగా ఉపాధి తగ్గి,రిజర్వేషన్లు ఎగిరిపోతున్నాయని, సామాజిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ఈ సమస్యలన్నింటికీ మూలమైన కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్, మతోన్మాద అనుకూల విధానాలు మార్చుకోవాలని డిమాండ్ చేస్తూ జరిగే పోరాటంలో జిల్లాలోని కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, అశోక్, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి భీమన్న, నాయకులు సిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన సమయం వచ్చింది

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు..తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మ్నొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు..ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు.



## పోలీసు కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్గ్రేషియా చెక్ అందజేసిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. లక్ష్మి నారాయణ హెచ్ సీ 1583 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శంకరమ్మ కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తన కార్యాలయం లో వారికి అందజేశారు.ఈ సందర్భంగా మరణించి హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, సూపరిండెంట్ సంధ్య, జూనియర్ అసిస్టెంట్ నజియా ఇరమ్ పాల్గొన్నారు.

## జిల్లా జనరల్ సెక్రెటరీ గా చేకూరి మల్లేష్ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ నవంబర్: 19



నల్గొండ జిల్లా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ సమావేశం , ఆదివారం నల్లగొండ పట్టణ కేంద్రంలో డి ఆర్ డి ఓ ఆఫీస్ లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశం లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ " జిల్లా జనరల్ సెక్రటరీగా " మరొకసారి చిట్యాల మండల పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేకూరి మల్లేష్ని ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొలుగు రవి రాష్ట్ర నాయకులు నల్ల ఆంజనేయులు తెలిపారు ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ చేకూరి మల్లేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు కృషి చేస్తానని తెలిపారు ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా అన్ని మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు అధ్యక్ష కార్యదర్శులు మరియు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు చిట్యాల మండలం నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు హర్షం వ్యక్తం చేశారు .హర్షం వ్యక్తం చేసిన వారిలో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు , వి.రాధ, జె .లింగస్వామి, మద్రీ రమేష్ .ఆర్ స్వప్న ,ఈ ఉషారాణి ,ఎన్ శివ ,పి రమేష్ ,ఎండి పాషా ,జి అనిత, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## యూత్ రోలర్ స్కేటింగ్లో స్థానిక విద్యార్థి కి బంగారు పతకం.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



విద్యార్థులను వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్స హిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. హైదరాబాద్ కోట్ల విజయ భాస్కర్రెడ్డి స్టేడి యంలో ఆదివారం జరిగిన యూత్ రోలర్ స్కేటింగ్లో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం సంప్రీత్ ఎనిమిదవ తరగతి విద్యార్థి 12 సంవత్సరాల 200 ప్లస్ డి విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, వారికి ఆసక్తి ఉన్న క్రీడల లో శిక్షణ తీసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్,శివ,సతీష్ పాల్గొన్నారు.

## నవంబర్ 23న జాబ్ మేళా నిర్వహణ...జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లి చొప్పదండి లోని కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 23న శనివారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్ సంస్థలో 40 సేల్స్ ఎగ్జిక్యూటివ్, 4 ఫీల్డ్ డెవలప్మెంట్ అధికారులు, 2 హెచ్ ఆర్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్, ఫీల్డ్ డెవలప్మెంట్ అధికారులకు బిఎస్సి అగ్రికల్చర్, హెచ్ఆర్ పోస్టుకు ఎంబీఏ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు పురుషులకు 50 సంవత్సరాలు, మహిళలకు 40 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నవంబర్ 23న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## 1503 రైతులకు బోనస్ కింద 5 కోట్ల 91 లక్షల పైగా బోనస్ చెల్లింపు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రతి క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 1503 మంది రైతుల నుండి లక్ష 18 వేల 260 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 5 కోట్ల 91 లక్షల 30 వేల 600 రూపాయల బోనస్ చెల్లించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్న రకం దాన్యం ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నామని, ప్రతి క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని, నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు మొత్తం 1503 రైతుల నుంచి లక్ష 18 వేల 260 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 5 కోట్ల 91 లక్షల 30 వేల 600 రూపాయల బోనస్చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో వరంగల్ లో కాళోజీ కళాక్షేత్రానికి మూడువందల గజాల స్థలం ఇవ్వలేదు:మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాళోజి కాలక్షేత్రం నిర్మాణం కోసం కాళోజీ గారి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులైన వారి మిత్ర బృందం హైదరాబాద్ వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను మూడు వందల గజాలా స్థలం కేటాయించాలని అడిగిన కూడా ఇవ్వకుండా తిరస్కరించారు.కానీ కేసీఆర్ గారు కాలోజి కళాక్షేత్రం నిర్మాణం కోసం వరంగల్ నగరంలో అతి ముఖ్యమైన స్థలాన్ని కేటాయించి అన్నీ హంగులతో కళాక్షేత్రాన్ని నిర్మాణం చేయించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు స్థలం కేటాయించకున్న...కేసీఆర్ హయాంలో స్థలం కేటాయించి కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మాణం చేయించడం జరిగింది. మూడు వందల గజాల స్థలం ఇవ్వని అప్పటి.కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కాళోజీ కళాక్షేత్రాన్ని చూసి ఏం సమాధానం చెప్పుతారో చెప్పండి.

## ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయరమణ రావు .

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



ఉక్కు మహిళ, మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు సంక్షేమ పథకాలు, భూములు పంపిణీ చేసిన ఘనత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని, గరీభీ హటావో అనే నినాదంతో పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఇందిరా గాంధీ అని కొనియాడారు. శత్రు దేశాలతో ధైర్యంగా యుద్ధం చేసి భారత దేశ ప్రతాపాన్ని చాటిన వీరవనిత ఆమె అని కొనియాడారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే పనిగా పెట్టుకుందన్నారు. బిజెపి కుటల, కుతంత్రాలు ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పునరంకితమవుతోందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఇందులో భాగంగానే వరంగల్ లో ఇందిరాగాంధీ మహిళా శక్తి సభ నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ అధ్యక్షులు భూషణవెన సురేష్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్,కండక్టర్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో మానవత్వం చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్,కండక్టర్.పరిగి నుండి చెల్లాపూర్ వెళ్లే బస్సులో తప్పిపోయిన బాలుడిని ముజాహిద్పూర్ గ్రామంలో తల్లిదండ్రులకు అప్పగించి వారి దీవెలను పొందిన డ్రైవర్ కండక్టర్ లను పలువురు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి కండక్టర్ చంద్రయ్య,గ్రామస్తులు అంబదాస్, వెంకటేష్,గోపాల్ ఆర్.వెంకట్, ముసలి వెంకటేష్,తలారి, గ్రామస్తులు ఉన్నారు.

## విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో రాఘవపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఉపాధ్యాయులకు నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చూడాలని, ప్రతి విద్యార్థి పై శ్రద్ధ వహించి చదవడం, రాయడం, చదివింది అర్థం చేసుకోవడం వంటి సామర్థ్యాలు ఉండేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు బేరీజు వేస్తూ డిసెంబర్ నెలలో నిర్వహించే మిడ్ల్యాండ్ టెస్ట్ లో వారి యొక్క ఓరల్ రీడింగ్ ఫ్రీక్వెన్సీ, రీడింగ్ కంప్రెషన్ పెంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ళలో కోటిమందిని కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం : డాక్టర్ రామ్మూర్తియాదవ్



కాంగ్రెస్ విజయోత్సవ సభకు వరంగల్ తరలిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఉండ్రగొండ లక్ష్మి నర్సింహ్మాస్వామి దేవస్థాన చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్ అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్నందున వరంగల్లో మంగళవారం నిర్వహించిన ఇందిర మహిళా శక్తి సభకు సూర్యాపేట నుంచి 2000ల మంది కార్యకర్తలు తరలివెళుతున్న సందర్భంగా వాహనాలకు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజునే మహిళలకు ఉచిత బస్సును ఏర్పాటు చేసి 105కోట్ల మంది ఉచిత ప్రయాణం చేయగా 7,290బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఉచిత సిలిండర్లను 43మంది లక్షల మంది ఉపయోగించుకోగా 3,500ల కోట్లు కేటాయించామన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 3 పరీక్షలను ఎలాంటి పేపర్ లీకేజీలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. విదేశాల నుంచి 35వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి ముక్యమంత్రి రేవంత్రెడ్డి నూతన కంపెనీలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కాలేశ్వరం చుక్క నీరు వాడకుండా ఈ ఏడాది వరి సాగు అధికంగా చేశారని అన్నారు. పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేస్తే 72వేల కోట్ల అప్పును కాంగ్రెస్ ప్రబుత్వం ఇప్పటి వరకు తీర్చిందన్నారు. దేశంలో కాంగ్రెస్లో రాహుల్, ప్రియాంక గాంధీ తరువాతి స్థానం రేవంత్రెడ్డికే దక్కుతుందన్నారు. చరిత్రలో ఎవరూ చేయలేని కుల గణనను తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి చేస్తున్నారని ఇది పూర్తయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, సీనియర్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, వల్గాస్ దేవేందర్, పిల్లల రమేషానాయుడు, తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ముత్తారం మండలంలో ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిని సస్పెన్షన్ ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలో పనిచేసే ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం నాడు ముత్తారం ఎంపీడీవో కార్యాలయానికి ఉదయం 11.30 గంటలకు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు ఉమ్మా కొట్టడం గమనించిన కలెక్టర్ , పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముత్తారం మండలం ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి.ఖాదర్ పాషా, జూనియర్ అసిస్టెంట్ వి.నరేష్, కార్యాలయ సభ ఆర్డినేట్ ఎండి.ఫయాజ్, ఎంపీడీవో కార్యాలయలో సిబ్బంది గా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సురేందర్, ఫయాజ్ , జైపాల్ లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధన కు కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్, సూర్యాపేట:





స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు.జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పూల మాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల జాతీయీకరణ,గరీభీ హఠావో,20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.దేశ సార్వభౌమత్వం, సమగ్రత కోసం అహర్నిశలు కృషి సలిపారని తెలిపారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసంప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత నేత జోడొయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. మొదటి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నుంచి నేటి సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీలు పార్టీ అభివృద్ధికి ఇతోదికమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఎలిమినేటి అభినయ్,గండూరి రాధిక రమేష్,అనంతుల యాదగిరి,కుంభం రాజేందర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాయకులు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, సిరివెన్నెల శబరినాథ్,ధరావత్,వీరన్న నాయక్, ఆలేటి మాణిక్యం,నాగుల వాసు, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, రుద్రంగి రవి, రావుల రాంబాబు, అన్నమయ్య రాము, గడ్డం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# చలికాలం తీసుకోవలసినజాగ్రత్తలు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .బి. సాంబశివరావు వరంగల్ ప్రజలకు పత్రికా ముఖంగా తెలియజేయునది చలికాలం తీసుకోవలసిన జాగ్రత్తల పైన ఈ క్రింది విధముగా తగు సూచనలు తెలిపినారు పెరుగుతున్న చలి తీవ్రత వలన వృద్ధులు చిన్నపిల్లల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని తెలిపినారు చలి తీవ్రత క్రమంగా పెరగడం ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరము, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది,.ఈ నేపథ్యంలో వృద్ధులు చిన్నారులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి. దగ్గు, ముక్కుకారడము, శాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి చిన్నారుల ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ వల్ల ఏర్పడే నిమోనియా బారినపడి వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ ,ప్రోటో జోనల్ వల్ల శ్వాస సమస్యలు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గాలి ద్వారా సూక్ష్మజీవులు శరీరంలో ప్రవేశించి తెల రక్త కణాలను నిర్వీర్యం చేయడంతో రోగనిరోధక శక్తి తగ్గుతుంది అని తెలిపినారు.పిల్లలు వృద్ధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధికి గురి అయి ఇబ్బందులు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది చిన్నపిల్లలకు షెటర్స్ ,చెవులకు టోపీ, కాళ్లు చేతులకు చేతులకు గ్లౌస్, సాక్స్ వేయాలి నెల వయసు గల చిన్నారులను తల్లి పొత్తికడుపులో పెట్టుకోవాలి, ఉదయం పూట ఎండలో కాసేపు ఉంచాలి, చిన్నారులతో ఉదయము మరియు రాత్రి ప్రయాణాలు చేయవద్దు పిల్లలకు అవసరమైన టీకాలు ఇప్పించాలి ముఖ్యంగా అస్తమ వ్యాధి ఉన్న వారు చలిగాలిలో గల తేమకు గురి కాకుండా జాగ్రత్తపడాలి. రాత్రి వేళలో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికీలు తలుపులు మూసివేసి వెచ్చదనం కోసం వేడినిచ్చే ఎక్కువ వోల్టేజ్ బల్బులను వేసుకోవాలి ప్రజలంతా జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపినారు...

# కొనుగోలు ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు

## ఓపిఎంఎస్ లో నమోదు..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ కేజీబీవి సెప్టిక్ ట్యాంక్ వద్ద సైడ్ డ్రైయిన్ నిర్మించాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :





జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట, మైదం బండ, ముత్తారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుమతి వచ్చింది, కోనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం ధాన్యం కొనుగోలు రిజిస్టర్ లను పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కోనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాళ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముత్తారం లోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారితో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. అన్ని సౌకర్యాలు బాగా ఉన్నాయని అన్నారు.పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ వద్ద నీరు నిల్వ ఉండకుండా సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, ముత్తారం ఎంపిడిఓ సురేష్, డిప్యూటీ తహసిల్దార్ షఫీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మార్కెట్ యార్డ్ తరలింపుకు చర్యలు...పట్టణంలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



మంథని పట్టణంలో ఉన్న మార్కెట్ యార్డ్ తాత్కాలికంగా తరలించేందుకు అనువైన తలాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో మంథని మున్సిపాలిటీ పై అదనపు కలెక్టర్ అరుణా శ్రీ తో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో మార్కెట్ యార్డు ఉన్నచోట సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలని , దీని కోసం మార్కెట్ యార్డ్ ను తాత్కాలికంగా తరలించేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో ఉన్న మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పారిశుద్ధ్య విధులను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన పారిశుద్ధ్య వాహనాల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని రోడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, వీధి దీపాల పనితీరు నిరంతరం పరిశీలించాలని, పారిశుద్ధ్య సిబ్బంది అటెండెన్స్ పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ.పిఆర్.గిరీష్ బాబు , జడ్పీ సీఈవో నరేందర్ , మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వను: సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



తెలంగాణలో పదేళ్లు అధికా రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ గడ్డపై కాళోజీ కళాక్షేత్రాన్ని పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాను అధికారంలోకి రాగానే కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని పరుగులు పెట్టించి ఇవాళ ప్రారంభిం చడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పనులు చేయకపోగా, అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్న వారి కాళ్లలో కట్టెలు పెడుతోందన్నారు. కెసిఆర్ చేసిన అప్పులకు వేలకోట్లలో వడ్డీ కష్టమని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని, కెసిఆర్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తి ఇవ్వనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కిరాయి మనుషులతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేదే లేదని, ఊచలు లెక్కపెట్ట వలసిం దేనని,సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని భూములు అమ్ముకుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో తాగుబోతుల సంఘానికి అధ్యక్షుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేసీఆరేనని అన్నారు. కేసీఆర్ తెలంగాణను మద్యంలో, మత్తులో ముంచి ప్రజలకు వివేకం లేకుండా చేయాలనుకు న్నారు. మద్యం ఏరులై పారించి తెలంగాణలో ఆడపడుచులకు అన్యా యం చేయాలనుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మహిళలు అభివృద్ధి చెందడం కెసిఆర్ కు ఇష్టం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచుల అభివృద్ధికి బాటలు వేసి వారిని పురు షాధిక్య ప్రపంచం నుండి స్వేచ్ఛను కల్పిస్తున్నామని చెప్పారు.వరంగల్ అభివృద్ధికి ప్రణాళికు రచించి, పర్యవేక్షించాల్సిన బాధ్యతలు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అప్పగించామన్నారు. ఆ బాధ్యతలను ఆయన నెత్తినేసుకుని పూర్తి చేసేపనిలో ఉన్నారని మంత్రి పొంగులేటిని అభినందించారు.

# నేడే కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షేక్ఆలీ జన్మదిన వేడుకలు.

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న కొల్లాపూర్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బర్రెల అక్క అలియాస్ (శిరీష).

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 19:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంనికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మైనార్టీ సోదరుడు షేక్ అలీ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన శివంపేట లోని గాంధీ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలకు భారీ ఎత్తున ఏర్పాట్లను చేస్తున్న షేక్ అలీ అభిమానులు.జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న కొల్లాపూర్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బర్రెలక్క అలియాస్ శిరీష, అలాగే మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై షేక్ అలీ జన్మదిన వేడుకలను విజయవంతం చేయగలరని కోరుచున్న షేక్ ఆలీ అభిమానులు.

# చెత్తా, దుర్వాసనతో బైపాస్ రోడ్ ప్రజలకు జంట సమస్యలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:మిర్యాలగూడ నవంబర్ :19





మిర్యాలగూడ పట్టణంలోని తండా బైపాస్ రోడ్ వై జంక్షన్ నుండి ఈదులగూడెం బైపాస్ చౌరస్తా వరకు, అలాగే ఖమ్మం బాదలాపురం బంధం వరకు రోడ్డు పక్కన చెత్తాచెదారంతో కలుషిత వాతావరణం ఏర్పడుతోంది. ముఖ్యంగా చికెన్ షాపుల నుంచి వెలువడుతున్న కోళ్ల వేస్టేజ్‌లు, పాడైపోయిన పండ్లు, ఇతర చెత్తను రోడ్డు పక్కన పడేయడం వల్ల తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.సామాజిక సేవకుడు మారం శ్రీనివాస్ ఈ సమస్యను మున్సిపాలిటీ కమిషనర్, చైర్మన్ దృష్టికి తీసుకువెళుతూ, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ, ఈ పరిస్థితుల వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పెద్దలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ముఖ్య సమస్యలు:

1. దుర్వాసనతో బాధలు: చెత్తను కాల్చడం వల్ల వచ్చిన పొగ, దుర్వాసన వాతావరణాన్ని కలుషితం చేస్తోంది.
2. దోమల ఉత్పత్తి: చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తోంది.
3. ఆరోగ్యపరమైన సమస్యలు: వృద్ధులు, చిన్నారులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.

మారం శ్రీనివాస్ ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తూ, “చెత్త సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీ తక్షణ చర్యలు తీసుకుని, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి,” అని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మున్సిపాలిటీపై ఉందని స్థానికులు చెబుతున్నారు.



## మాతృ మరణాలపై సమీక్ష సమావేశం... డాక్టర్ జి ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయము నందు జిల్లాలో జరిగిన మాతృ మరణాలపై సమీక్ష సమావేశం ను డాక్టర్ జి ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి , చైర్ పర్సన్ ఆధ్వర్యం లో ఎం.డి. ఆర్. కమిటీ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జరిగిన నాలుగు మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించి, గ్యాప్స్ ను గుర్తించి, మాతృ మరణాలను తగ్గించుటకు సూచనలు చేసినారు.ఈ సమావేశంలో డాక్టర్ శ్రీధర్ డి సి హెచ్ ఎస్, డాక్టర్ బి వాణిశ్రీ ప్రోగ్రాం ఆఫీసర్ (ఎంహెచ్ఎన్), డాక్టర్ సదానందం సీనియర్ గైనకాలజిస్ట్, డాక్టర్ రమణ అనస్థీషియన్, డాక్టర్ స్రవంతి గైనకాలజిస్ట్ , డాక్టర్ శ్రీరామ్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ కిరణ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (సిహెచ్ అండ్ ఐ) మరియు సంబంధిత వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ నవంబర్: 19హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకైకృషి చేసిన భారత దేశపుమొదటి మహిళా ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీయొక్కజయంతి సందర్భంగా.వారికిఘన నివాళులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుమహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దుబ్బ రూప సుందర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ మంజుల కి చిరు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు



## జిల్లా స్థాయి ఆటల పోటీలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, పెద్దపల్లి ఆధ్వర్యంలో బీసీ కమిషనర్, హైదరాబాద్ సూచనల మేరకు ప్రభుత్వ బీసీ వసతి గృహ విద్యార్థులకు మంగళవారం రోజున ఉదయం జిల్లా స్థాయి ఆటల పోటీలు ఇండియన్ మిషన్ హైస్కూల్ మైదానంలో నిర్వహించడం జరిగింది. ఇందులో ఖో ఖో, కబడ్డీ, వాలీ బాల్ మరియు పరుగు పందెం 100మీటర్లు కు సంబంధించిన పోటీలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, రోడ్డు రవాణాశాఖ అధికారి మరియు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు మరియు ప్రభుత్వ పి.ఇ.టి లు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దేశ సమైక్యతకై సమగ్రతకై విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు మోటుపల్లి స్వామి, కెల్లాశేఖర్, గడ్డం బాలాజీ, సేవాదళ్ భద్రాచలం డివిజన్ పిలక వెంకటరమణారెడ్డి, జనగాంరాజేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:



భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం రోజున చౌడాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణనపై రౌండ్ టేబుల్ సమావేశం హాజరైన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 19:



మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసి కుల గణనపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జాతీయ నాయకులు జాజుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జిల్లా బిసి నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, పాల్గొని బీసీ కులగణన నేపథ్యంలో పలు అంశాలపై చర్చించారు. బిసీలు వ్యాఖ్యాతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తాం..



ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుతో పాటు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం పెద్దపెల్లి పట్టణంలో యూనియన్ జిల్లా శాఖ మెంబర్ షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎనలేని కృషి చేస్తున్నదని అన్నారు. సంఘం సభ్యుల ప్రయోజనాలు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో ఇదివరకే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా జిల్లాలో యూనియన్ సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తి చేసి, వచ్చే నెలలో జిల్లా మూడవ మహాసభలను నిర్వహిస్తామని బుర్ర సంపత్ కుమార్ అన్నారు. అనంతరం సంఘ సభ్యులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, జిల్లా కార్యదర్శి బాలసాని రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేష్, పులిపాక రామకృష్ణ, పెద్దపల్లి పట్టణ, రూరల్ శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు,ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకింది చంద్రమౌళి, సంఘ సభ్యులు, జర్నలిస్టులు కేతిరెడ్డి పవన్ రెడ్డి, అడిచర్ల రమేష్, బాలసాని వెంకటేశం, పంది కుమార్ యాదవ్, కొలిపాక కృష్ణ, పూరెల్ల శ్రావణ్, మోదుంపల్లి సాగర్, తిరుమల సురేష్, ఈదునూరి జైపాల్, సిహెచ్ రవికుమార్, వీర వేణి కిరణ్, రావుల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఆపదలో అండగా ఉంటా ఆదుకుంటా



### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు కర్రే సురేష్ వాళ్ళ తమ్ముడు కర్రే శ్రీకాంత్ విద్యార్థి అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రిరమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కట్కూరు మాజీ సర్పంచ్ ముసిని రాజు, బచ్చన్నపేట టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, కేసిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్,పార్టీ సీనియర్ నాయకులు పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి , ఈదులకంటి ప్రతాపరెడ్డి, ఎండి కైసర్, లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉప్పరోజు నరసింహచారి,కొత్తపల్లి శ్రీనివాస్,కర్రే భాస్కర్, కర్రే లక్ష్మినారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా తొలి మహిళా ప్రధాని జయంతి వేడుకలు

### వంద వాహనాల్లో కదిలిన కొమ్మూరి సైన్యం





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న పాల్గొని భారత దేశపు తొలి మహిళా ప్రధాని, హరిత విప్లవం,పేదరిక నిర్మూలనకై విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు, భారతరత్న సర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి 107 వ జయంతి సందర్భంగా ఆ ధీరవనిత చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి సారథ్యంలో సుమారు 100 వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగాసీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లెల దయాకర్ రెడ్డి, మాసపేట రవీందర్ రెడ్డి, బాలకిషన్ గౌడ్, ఆముదాల మల్లారెడ్డి, ఇజ్జగిరి రాములు, పిన్నింటి నారాయణరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, దాచేపల్లి నర్సింగరావు, ఎండి మసూద్ , అల్వాల ఎల్లయ్య, మట్టి బాలరాజు, గంగం బుచ్చిరెడ్డి, గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కోడూరి మహాత్మ చారి, ఎద్దు హరీష్, దాచేపల్లి రాజయ్య, దాసారం శ్రీనివాస్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీధర్, నల్ల మహేందర్, బోయిని కొండస్వామి, సిరిపాటి రామదాసు, పర్వతం యాదగిరి ,పస్తం పోశయ్య చింతల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.